సమస్యలుంటే సాక్షికి చెప్పండి
మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను మా ప్రతినిధి ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి
91829 05602
నంబర్‌లో సంప్రదించండి

## క్లుప్తంగా

### నేడు వైద్య శిబిరం

మురళీనగర్: ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మురళీనగర్ వాకర్స్ పార్కులో వాకర్స్ క్లబ్, మహిళా వాకర్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో అపోలో ఆస్పత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. గుండె వైద్య నిపుణురాలు డాక్టర్ అనురాధ దరిమిరెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొని గుండె సంబంధిత పరీక్షలతోపాటు బీపీ, సుగర్, ఇతర సాధారణ శారీరక సమస్యలపై పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు. మురళీనగర్, మాధవధార పరిసర ప్రాంతాల ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### వైభవుడికి విశేష సేవలు

మురళీనగర్: కప్పరాడ ఎన్జీజీవోస్ కాలనీలో కొలువైన వైభవ వేంకటేశ్వరస్వామికి శనివారం విశేష సేవలు నిర్వహించారు. తెల్లవారుజామున సన్నిధిగొల్ల సేవ చేసి సుప్రభాతం చదివి వినిపించారు. అనంతరం స్వామికి అభిషేకాలు చేశారు. ఆలయ అర్చకుడు శేషాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం 7.30 గంటలకు బాలభోగం, 9.30 గంటలకు భక్తుల సమక్షంలో శ్రీవారికి అర్చన, మంగళాశాసనం, తీర్థ ప్రసాద గోష్టి, 10 గంటలకు సామూహిక విష్ణు సహస్రనామార్చన, 11.30 గంటలకు రాజ భోగ నివేదన జరిగాయి. మధ్యాహ్నం నారాయణ సేవలో భాగంగా భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం 6.30 గంటలకు వైభవుడికి నక్షత్ర, కర్పూర, కూష్మాండ, కుంభ హారతులు సమర్పించారు. భక్తులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో బండారు ప్రసాద్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

### కమనీయ అలంకరణలో కల్యాణ వేంకటేశ్వరుడు


పూజలందుకున్న కల్యాణ వేంకటేశ్వర స్వామి

సీతంపేట: అక్కయ్యపాలెం లలితానగర్‌లోని శ్రీలలితా పీఠంలో కొలువైన కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆశ్వయుజ మాసం శనివారం సందర్భంగా ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు స్వామివారిని, ఉత్సవమూర్తులను తులసి మాలలు, గులాబీలు, చామంతులు, కనకాంబరాలు, విరజాజులతో చూడ ముచ్చటగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామిని దర్శించి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, సాయంత్రం భక్తులు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ చేశారు. అనంతరం విశేష హారతులిచ్చారు.


తాటిచెట్లపాలెం కూడలి సర్వీస్ రోడ్డులో బారులు తీరిన వాహనాలు


ఊర్వశి జంక్షన్ సబ్‌వేలో రాంగ్ పార్కింగ్ చేసిన వాహనాలు

# నిలిపి వదిలేశారు..


హైవేలో నిలిపి వదిలేసిన పాడైన కారు

- జాతీయ రహదారి సబ్‌వేల్లో వాహనాల రాంగ్ పార్కింగ్
- నెలల తరబడి తిష్ట వేసిన తుప్పుపట్టిన వాహనాలు
- రాకపోకల సమయంలో ఇబ్బందులు

కంచరపాలెం: జీవీఎంసీ 54, 55 వార్డుల్లోని రహదారులపై అనధికార పార్కింగ్‌తో స్థానికులు, వాహన చోదకులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జాతీయ రహదారి సబ్‌వేలు, ప్రధాన, అంతర్గత రహదారులపై భారీ లారీలు, ట్రావెల్స్ బస్సులు, కార్లు నిలిపి వదిలేయడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించే వారు నరకయాతన పడుతున్నారు. తాటిచెట్లపాలెం కూడలి నుంచి కంచరపాలెం, నేతాజీ ఫ్లైఓవర్ వంతెన నుంచి జ్ఞానాపురానికి వెళ్లే మార్గాలు, ఊర్వశి కూడలి నుంచి కంచరపాలెం మీదుగా తాటిచెట్లపాలెం వెళ్లే జాతీయ రహదారి సబ్‌వేల్లో నెలల తరబడి వాహనాలను నిలిపి వదిలేస్తున్నారు. రోడ్లపైనే వాహనాలకు మరమ్మతులు చేపడుతున్నారు. హైవే గ్రీన్‌బెల్ట్‌కు ఆనుకుని ఉన్న సబ్‌వే మార్గాల్లో ఎన్నో నెలలుగా తుప్పుపట్టి మూలకు చేరిన కార్లు, ఇతర వాహనాలను నిర్లక్ష్యంగా వదిలేశారు. వాటి కింద చెత్త, మట్టి గుట్టలుగా పేరుకుపోతోంది. దీంతో రహదారులను శుభ్రం చేసే సమయంలో పారిశుధ్య కార్మికులు ఇబ్బంది పడుతున్నారు.

**చీకటి పడితే ఆందోళన**

కంచరపాలెం జాతీయ రహదారి సబ్‌వే మార్గాల్లో నిలిపి వదిలేసిన తుప్పుపట్టిన కార్లు, వినియోగించని వాహనాల్లో రాత్రిళ్లు ఆకతాయిలు చేరి మత్తు పదార్థాలు సేవించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని స్థానికులు, పాదచారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై జోన్–5 టౌన్ ప్లానింగ్ అధికారులకు, సచివాలయ కార్యదర్శులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కంచరపాలెం ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారులపై నెలల తరబడి వాహనాలు తిష్ట వేసి ఉన్నా.. ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్లపై నిలిపి వదిలేసిన వాహనాలను తరలించి, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని స్థానికులు, వాహన చోదకులు కోరుతున్నారు.


జాతీయ రహదారిలోని కంచరపాలెం సబ్‌వేలో నిలిపి వదిలేసిన కార్లు

## విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్‌కు రెండు అవార్డులు

తాటిచెట్లపాలెం: అక్కయ్యపాలెం హైవే సమీపంలోని విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్‌కు రెండు విభాగాల్లో బెస్ట్ అవార్డులు దక్కాయి. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు బి.ప్రమోద్‌కుమార్, బి.బి.నరేంద్రకుమార్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా శనివారం ఈ అవార్డులు అందుకున్నారు. బెస్ట్ యూనిక్ టూరిజం ప్రాజెక్టుగా అడ్వెంచర్ థ్రిల్ సిటీ, బెస్ట్ స్టాండ్ ఎలోన్ కన్వెన్షన్స్‌గా విశ్వనాథ్ కన్వెన్షన్స్ ఎంపికయ్యాయి.


సీఎం నుంచి అడ్వెంచర్ థ్రిల్ సిటీ అవార్డు అందుకుంటున్న ప్రమోద్‌కుమార్

## తాటిచెట్లపాలెంలో భారీ అన్నదానం


అన్నదానం చేస్తున్న కమిటీ సభ్యులు

తాటిచెట్లపాలెం: తాటిచెట్లపాలెంలో శ్రీ లక్ష్మీనారాయణ సేవా సంఘం ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం 3 వేల మందికి భారీ అన్నదానం నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా అక్టోబర్ 4వ తేదీ వరకు 13 రోజుల పాటు ప్రత్యేక పూజా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## పండగ వేళ అప్రమత్తం


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ద్వారకా పోలీసులు

తాటిచెట్లపాలెం: నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ద్వారకా పోలీస్ స్టేషన్ సిబ్బంది శనివారం ద్వారకానగర్‌లో నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దసరా సందర్భంగా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. పండగ వేళల్లో ఊర్లెళ్లే వారు అవసరమనుకుంటే సమాచారాన్ని సమీప పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలన్నారు. ఇంట్లో విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు. ఇంటి వద్ద అనుమానంగా ఉన్నా.. అనుమానాస్పదంగా ఎవరైనా తిరుగుతున్నా.. సహాయం అవసరమైనా వెంటనే 112 నంబర్‌కు కాల్ చేయాలని పోలీసులు కోరారు.

## తల్లిదండ్రుల చెంతకు మతిస్థిమితం లేని యువతి


కుమార్తెను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న ఫోర్త్ టౌన్ పోలీసులు

తాటిచెట్లపాలెం: విశాఖ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న మతిస్థిమితం లేని ఓ యువతిని ఫోర్త్ టౌన్ పోలీసులు తన తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. వివరాలిలా.. రైల్వే స్టేషన్ గేట్ నంబర్ 1 పరిసర ప్రాంతంలో 20–25 ఏళ్ల వయసు గల మతిస్థిమితం లేని యువతి సంచరించడం గమనించిన వారు ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి సమాచారమిచ్చారు. సీఐ ఆదేశాలతో మహిళా సిబ్బంది సదరు యువతిని అదుపులోకి తీసుకుని విచారించి, శనివారం ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు.

## వైఎస్సార్‌సీపీ ఇంటెలెక్చువల్ విభాగ కార్యవర్గ సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె.కె.రాజు

సాక్షి, విశాఖపట్నం: మద్దిలపాలెంలోని పార్టీ కార్యాలయంలో శనివారం వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా ఇంటెలెక్చువల్ విభాగం కార్యవర్గ సమావేశం జరిగింది. పార్టీ జిల్లా అధ్యక్షుడు కె.కె.రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండ రాజీవ్‌గాంధీ, ఇంటిలెక్చువల్ విభాగ నాయకులు దేవరకొండ మార్కండేయులు, నీలపు కాళిదాసురెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కె.వి.రమణ, ఎండీ సలీం, జి.రాధాకృష్ణారెడ్డి, సుగుణ కుమార్, సురేష్, హరి పట్నాయక్, రాధాకృష్ణ, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకం

తాటిచెట్లపాలెం: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గ అనుబంధ విభాగాలకు అధ్యక్షులను నియమించారు. ఈ మేరకు శనివారం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు విడుదలయ్యాయి. కల్చరల్ వింగ్‌కు మామిడి రీనా, బూత్ కమిటీ వింగ్‌కు లావేటి శ్రీరాములు, గ్రీవెన్స్ సెల్‌కు కొప్పుల మాధవ, స్టూడెంట్ వింగ్‌కు చెన్నా నితీష్ అధ్యక్షులుగా నియమితులయ్యారు.

## వెలమల ఐక్యతతోనే రాజకీయ ఎదుగుదల


కార్పొరేషన్ చైర్మన్ కుమార్, సంఘ నాయకులతో ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థినులు

మురళీనగర్: వెలమలందరూ ఐక్యంగా ఉన్నప్పుడే రాజకీయంగా ఎదగొచ్చని కొప్పుల వెలమ సంక్షేమం – అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పి.వి.జి. కుమార్ అన్నారు. మురళీనగర్, మాధవధార వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం మురళీనగర్‌లో వెలమ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు పాశల సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విశాఖపట్నం, అనకాపల్లి, నర్సీపట్నంలో వెలమ సంక్షేమ భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందించామన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోని పరవాడ, అచ్యుతాపురం, సబ్బవరం, పద్మనాభం, కె.కోటపాడు, దేవరాపల్లి, పెందుర్తి, గాజువాక, విశాఖ అర్బన్‌కు చెందిన 32 మంది విద్యార్థులకు రూ.1.60 లక్షల నగదు పురస్కారాలు, ప్రశంసాపత్రం, జ్ఞాపికలు ప్రదానం చేశారు. డీఎస్సీ ఫిజిక్స్‌లో ఉమ్మడి జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్ పొందిన లాలం పద్మకు, చేతులు పనిచేయకపోయినా కాళ్లతో పరీక్షలు రాసి ఎస్జీటీ ఉపాధ్యాయ పోస్టు సాధించిన జామి సింహాచలం నాయుడికి వెలమ సంఘం తరఫున రూ.5 వేలు, చొక్కాకుల వెంకటరావు, బోకం శ్రీనివాసరావు సంయుక్తంగా రూ.5 వేలు అందజేశారు. టెన్త్, ఇంటర్ పరీక్షల్లో మొదటి స్థానం సాధించిన రెడ్డి ప్రసన్న, దాసరి శ్రీహారికలకు వీరు అదనంగా రూ.5 వేల చొప్పున అందించారు. కార్యదర్శి వెన్నెల సూర్యనారాయణ సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో కాకినాడ–విశాఖపట్నం పెట్రోకారిడార్ మాజీ చైర్మన్ చొక్కాకుల వెంకటరావు, 49వ వార్డు కార్పొరేటర్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లు శంకరరావు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంగలి జగన్నాథం, స్థానిక వెలమ సంఘం గౌరవాధ్యక్షుడు బోకం శ్రీనివాసరావు, ఉత్తరాంధ్ర వెలమ సంఘం పూర్వ అధ్యక్షుడు చలుమూరి అప్పల సత్యనారాయణ, సంఘ అధ్యక్షుడు పాశల సూర్యనారాయణ, కార్యదర్శి వెన్నెల సూర్యనారాయణ పాల్గొన్నారు.

## లలితాదేవిని దర్శించుకున్న పోలీస్ కమిషనర్


మురళీనగర్ రామాలయంలో సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చి

మురళీనగర్: మురళీనగర్ రామాలయంలో కొలువైన లలితా దేవి ఆలయాన్ని శనివారం సాయంత్రం నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సందర్శించారు. ఆయనకు ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు టీఎస్ రెడ్డి, ఎస్.వరప్రసాద్, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. లలితాదేవిని సీపీ దర్శించుకుని పూజలు చేశారు. చండీయాగంలో పాల్గొని పూర్ణాహుతి సమర్పించారు. ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కమిషనర్ ప్రారంభించారు. కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు వెంకటరావు, ఎస్ఏన్‌కే మోహన్, సత్యనారాయణ, రవికిరణ్, లక్ష్మణరావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# దయామయి దుర్గమ్మ


మురళీనగర్ లలితాదేవి ఆలయంలో కుంకుమార్చనలు చేస్తున్న మహిళలు


లలితా పీఠంలో అన్నదానంలో పాల్గొన్న భక్తులు


పాత రేసపువానిపాలెంలో లలితా త్రిపురసుందరిగా దుర్గాదేవి


సీతన్న గార్డెన్స్‌లో లలితా త్రిపురసుందరిగా దుర్గమ్మ


సాయినగర్‌లో వారాహి అవతారంలో లలితాదేవి


మురళీనగర్‌లో చండికా దేవిగా లలితాదేవి


లలితా పీఠంలో సంతానలక్ష్మీ దేవి అలంకరణలో పద్మావతి అమ్మవారు


కళింగనగర్‌లో దుర్గాదేవిని దర్శించుకుంటున్న కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ

సీతంపేట: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు శనివారం అమ్మవారు విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అక్కయ్యపాలెం లలితానగర్‌లోని శ్రీలలితా పీఠంలో పద్మావతి అమ్మవారిని సంతానలక్ష్మీ దేవిగా అలంకరించారు. చండీ పారాయణ, గోపూజ, శత చండీ పారాయణ, శ్రీచక్రనవావరణ, సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన, చండీ హోమం నిర్వహించారు. పీఠం దర్బారు హాల్లో పండితులు లలితాదేవి హోమం, మహాలక్ష్మి షడక్షరి, ఖడ్గమాల హోమం శాస్త్రోక్తంగా జరిపించారు. మధ్యాహ్నం జరిగిన అన్నదానంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు మహాసౌరం అరుణం హోమం పీఠంలో జరుగుతుందని, విజయలక్ష్మీ దేవిగా అమ్మవారు దర్శనమిస్తారని పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ తెలిపారు.

**లలితా త్రిపురసుందరిగా పార్వతీ దేవి**

సీతంపేట పార్వతీశ్వరాలయంలో పార్వతీ దేవి లలితా త్రిపుర సుందరి అలంకరణలో దర్శనమిచ్చారు. మహిళలు సామూహిక కుంకుమ పూజలు, లలితా సహస్రనామార్చన, ఖడ్గమాలార్చన జరిపారు. ఆలయ అర్చకులు శివాజీ శర్మ, భాస్కర శర్మ పూజలు చేశారు.

**శాంతి స్వరూపిణి ఆలయంలో..**

పాత రేసపువానిపాలెంలో స్వర్ణభారతి స్టేడియం పక్కన గల శాంతి స్వరూపిణి దుర్గాదేవి ఆలయంలో అమ్మవారు లలితా త్రిపుర సుందరిగా లేత నీలం రంగు చీరలో దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. ఆదివారం మహా చండీ దుర్గాదేవి అలంకారంలో దర్శనమిస్తారని ఆలయ కమిటీ తెలిపింది.

**చండీకా దేవిగా లలితాదేవి**

మురళీనగర్: మురళీనగర్ రామాలయంలో వెలసిన లలితాదేవి ఆలయంలో శనివారం చండీ యాగం నిర్వహించారు. పంచమి తత్కాల షష్ఠి సందర్భంగా అమ్మవారిని చండీకా దేవిగా అలంకరించారు. అనంతరం చండీకా సహస్రనామ కుంకుమార్చన మహిళలతో నిర్వహించారు. ఆలయ అర్చకుడు భోగాపురపు ప్రసాదశర్మ పర్యవేక్షణలో పూజలు చేశారు. అమ్మవారికి పెసర పునుకులు ప్రసాదంగా సమర్పించారు. ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు టీఎస్ రెడ్డి, ఎస్.వరప్రసాద్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**ఘనంగా శరన్నవరాత్రులు**

మద్దిపాలెం: జీవీఎంసీ 51వ వార్డు కళింగనగర్‌లో శ్రీ వరాహలక్ష్మి నరసింహ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం జరిగిన ప్రత్యేక పూజలో అమ్మవారిని కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ దర్శించుకున్నారు. వార్డు ప్రజలు దసరా పండగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**ప్రత్యేక పూజలు**

జీవీఎంసీ 51వ వార్డు మాధవధార సీతన్న గార్డెన్స్‌లోని శ్రీకనకమహాలక్ష్మి, గాయత్రిదేవి, కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారు శనివారం లలితా త్రిపురసుందరిగా భక్తులకు దర్శనమిచ్చారు. వేద మంత్రాలతో అర్చకులు ప్రత్యేక పూజలు జరిపారు.

- 53వ వార్డు జాతీయ రహదారి పంజాబ్ హోటల్ జంక్షన్ సమీప సాయినగర్‌లోని శ్రీ కాశీ విశ్వేశ్వర సమేత ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో కొలువైన లలితాదేవి వారాహీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వేకువజాము నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.


# సండే క్లాసిఫైడ్స్ సాక్షి

**Education**

■ Open 10th / ఇంటర్ / డిగ్రీ & Govt. యూనివర్సిటీలో ODL డిగ్రీ & PG అడ్మిషన్స్ జరుగుచున్నవి, డిగ్రీ ఫేయిల్ అయిన స్టూడెంట్స్ డిగ్రీ పూర్తి చేయు అవకాశం కలదు. ఫాస్ గ్యారంటీ. కాల్ : 79972 96796 [V- 12652]

**HOME TUTIONS**

■ ELITE Home Tutions : CBSE / ICSE / STATE 1std. to 10th & Intermediate +1, +2 All Subjects and Polytechnic best faculty is Provided. Call : 94907 69067, 93984 49274 [6810]

**Real Estate**

■ VSP, VZM వాసులకు శుభవార్త! మీ విలువైన పంచాయతీ స్థలాలు VMRDA, GVMC అప్రూవల్ చేయించుకొని విలువను 10 రెట్లు సంపాదించే అవకాశం. Ph: 96763 85022. [V- 2955]

**BUILDING & CONSTRUCTION**

■ LRS GVMC & VUDA Plan approvals & all type of Civil Construction works. Contact : 73864 64888 & 89198 48136 [V- 6815]

**FLAT FOR SALE**

■ 3 Bed. Rooms. 1350 Sft. N/E Facing. 100 Sft. Car Parking. Main Road. Last Bus Stop. P.M.Palem. & 850 Sft. Flat & Car Parking. Krishna Royapuram. Vepagunta. Cont : 98480 21923 [V- 6825]

■ 2 BHK, 3 BHK Deluxe Flats for Sale with Car Parking. Near BRTS Main Road, Purusotapuram. Work in Progress. Ph : 90522 22246 [V- 6826]

■ 1075 Sft. 2 BHK S/F & 2150 Sft. 3 BHK S/F, 5 Yrs. Old, Cupboards, Car Parking. Lift, 24 Hrs. Water for Sale at near A.U. Womens Eng. College, Sivajipalem. Ph : 89859 89180 [V- 731]

■ Approximately 1100sft Flat No. 303 ( 2Bhk)at SGK Estate, Shree Complex, side of Srichaitanya College, Bhudil park hotel, Dwaraka nagar, VSP. C: 94408 78893. [SCA25008378]

**HOUSE FOR SALE**

■ House For Sale : Near Lakshmipuram Village, Vepagunta, Pendurthi, 104 Sq.yds. N/F Site. Cellar + Ground Floor Construction with all amenities for sale. Ph : 96182 90374 [V- 14330]

**PLOT FOR SALE**

■ దసరా ఆఫర్‌గా GVMC వార్డు పరిధిలో "న్యూ లేఅవుట్"లో 100 గజాలు: రూ. 3,50,000/– కే లభ్యం: కేవలం 10 ప్లాట్లు మాత్రమే : 80196 24319 [SCA25008499]

■ కాకినాడ పోర్టు దారిలో 100అ ఎడిబి రోడ్డు మీద 1345 చ.గ. స్థలం అమ్మకం– 9347073899 [WB-23622]

■ Plot for Sale 66 Sq.yds, N/W-Corner 40ft Roads, GVMC layout, Srikanth Nagar, Health City, Vsp-40. Ph:9550126719, Direct Owner's Only. [HA-16169]

■ VUDA లే అవుట్ 2200 చ.గ. ఒక్కొ ప్లాటు 200 చ.గ. దేశపాత్రుని పాలెం. స్టీల్ ప్లాంట్ ప్రక్కన. డెవలప్‌మెంట్ లేదా అమ్మకానికి కలదు. సింగిల్ లేదా మొత్తం Near NTPC ఫార్మా సిటీ దగ్గరలో సంప్ర. 6281154475. [SCA-25008517]

**Services**

■ దేవాలయాలు, సంప్రదాయాలకు సేవ చేయడానికి & శ్లోకాలు, ఆచారాలు మరియు సనాతన ధర్మంపై ఆసక్తి గల వారు సం.ప్ర. 9392279699 [SCA-25008483]

**BUSINESS OFFER**

■ ప్లాస్టిక్ నివారణ వల్ల మంచి లాభం కలిగిన వ్యాపారం గుడ్డ సంచులు హోల్‌సేలుగా మార్కెటింగ్ డీలర్‌షిప్ జిల్లా వారిగా ఇవ్వబడును. ఫోన్ : 80196 24319 [SCA25008560]

■ నో పెట్టుబడి, ప్రొడక్ట్స్ మేమే పంపుతాము. మీ ఇంటి వద్దనే మా ప్రొడక్ట్స్ సేల్స్ చేయుట ద్వారా ప్రతినెలా ఆదాయం పొందండి. వ్యాపారం మేమే నేర్పుతాము. ✆ 83175 28192 [B-1276]

**DOCUMENT LOST**

I, SILAPARASETTI TRINADHA RAO S/o Late S.Lakshmana Rao, Residing at D.No. 39-25-3, Kalinga Nagar, Muralinagar, Madhavadhara, Visakhapatnam - 530007. (A.P), I have Last my Original Registered Sale deed No. 4795/2007. Dt. 15-12-2007 in SRO of Vizianagaram. While I was Traveling from my house to NAD Jn. for Taking Xerox Copies if anybody found Please Contact : 98852 71349

**GOLD LOANS**

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :– బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :– 98484 88068/ 77992 23300 [V- 14303]

**OLD AGE HOME**

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [SCA25008484]

**Wanted**

■ వైజాగ్‌లో 20 సం॥లు దిగ్విజయంగా కొనసాగుతున్న ప్రముఖ సంస్థవ కొత్తగా Branches ప్రారంభిస్తున్న సందర్భంగా 30 సం॥ పైబడిన M/F, House Wifes, Rtd. Persons Managers గా కావలెను. Attractive Sal + Incen. కలదు. సంప్ర : 95500 97707 [V- 314]

■ GUNMAN (Ex.సర్వీస్‌మెన్ Gun & Licence Must) గోపాలపట్నంలో ప్రముఖ గోల్డ్ జ్యూవెలరీ షాపులో పనిచేయుటకు కావలెను. జీ : 40,000/– PF & ESI, డ్యూ : 12 గం॥, వ : 55 సం॥ లోపు, 30 / 31 రోజులు. ఫోన్ : 99896 17278 [V-14471]

■ Leading ISO Certified Company Want Retired Persons / House Wives. Salary / Incentives, Decide after Interview. Ph : 77807 62732 / 81792 85708 [V- 5233]

■ వైజాగ్ ద్వారకానగర్ లో గల క్రైస్తవ బుక్ షాప్ లో పనిచేయుటకు యువతీ యువకులు కావలెను. పరిసర ప్రాంతాలవారికి ప్రాధాన్యత. ఫోన్ : 83096 06422, 2501513 [SCA25008497]

■ 20 వేలు + సంపాదించుకొనుటకు "టెలీకాలర్స్" "ఆ నలుగురు" కావలెను. ఫోన్ : 63001 72408 [V- 2867]

**CHANGE OF NAME**

I, SORNAPUDI JHANSI SINGH, W/o. Sornapudi Gopi, Residing at D.No. 30-83-4, Kanithi RH Colony, Near Gandhi Bomma Junction, Vadlapudi Post, Gajuwaka, Visakhapatnam - 530046. (A.P). Now changed my name from JHANSI RANI SORNAPUDI (Old Name) to SORNAPUDI JHANSI SINGH (New Name). Hence forth, I will be called as SORNAPUDI JHANSI SINGH (New Name) for all purpose.

**CHANGE OF NAME**

I, VENKATA LAKSHMI KANDREGULA, W/O. MUSALI APPARAO KANDREGULA, 2-87/7, Santosh Nagar, Yellapuvanipalem, Visakhapatnam, 530027 have changed My name from VENKATA LAXMI KANDREGULA (Old name) to VENKATA LAKSHMI KANDREGULA (New name), hence after all my documents and correspondence will continue with my new name VENKATA LAKSHMI KANDREGULA

■ అనకాపల్లి, అల్లూరి, విజయనగరం జిల్లాలో గ్యాస్ ఏజెన్సీ నందు సర్వే చేయుటకు యువతీ యువకులు కావలెను. ఫోన్ : 63001 51883, 91608 72944 [SCA25008561]

■ బేబీ సిట్టర్ – కేర్ టేకర్ (నానీ) కావలెను. సీతమ్మధార, వైజాగ్. సమయం : ఉదయం 8.00 నుండి సాయంత్రం 6.00 వరకు. ✆ :89779 88550 [V- 1716]

■ విజయవాడలో A/C Rental Events కంపెనీకి డ్రైవింగ్ తెలిసిన హెల్పర్స్, A/C టెక్నీషియన్స్ కావలెను. జీతం : 20-25,000/- భో+వసతి+ఫ్రీ ట్రైనింగ్. ✆ 99660 44671 [B-1272875]

■ రామకృష్ణ గ్రూప్ (AP NO-1), VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు, ఇంటి/ వంట పని, బేబీ కేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీ 16-18 వేలు. ఏజెంట్ల కమీషన్ 5000/- ✆ 92814 52827, 95420 47788 [B-1280517]

**గమనిక**

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

అద్దెకు, అమ్మకం, రియల్ ఎస్టేట్, ఫర్నిచర్స్, ఆటోమొబైల్స్, కంప్యూటర్స్, సర్వీసెస్, కావలెను

మురళీనగర్, మాధవధార : 90101 33346
NAD, కంచరపాలెం : 90108 10033
గోపాలపట్నం, పెందుర్తి : 70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్ : 90100 55116
డాబాగార్డెన్స్, జగదాంబ : 70759 89701
MVP కాలనీ, మద్దిలపాలెం : 90101 33346
గాజువాక : 97059 33394

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం